# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.10-08-2016 బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 05-08-2016.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/238- ది.21-07-2016న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/239- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-I పరిధిలోని 28వ డివిజన్ నందలి హిందూ శ్మశాన వాటికకు మార్గము ఏర్పాటు చేయుటకు వెంకటేశ్వర ఫౌండ్రీ నుండి మహమ్మదీయ లేఔట్ వద్ద గల హిందూ శ్మశాన వాటిక వరకు అధికారుల ఉత్తర్వుల మేరకు తారు రోడ్డును వేయుటకుగాను 2015-2016 ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారము రూ.35,38,000/-లుగా అంచనా వేయడమైనది.

కావున, పై తెలిపిన పని యొక్క ఆవశ్యకత దృష్ట్యా నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి సదరు పనిని చేపట్టుటకుగాను మరియు ఆ మేరకు టెండర్లను పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతూ వుంచబడిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(ఆర్.సి.ఇ6-129946/2016)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.179, తేది: 21-07-2016 నందు వాయిదా వేయడమైనది)

3/240- రాణిగారితోటలోని నగరపాలక సంస్థ గోడౌన్ యందు డంపు చేయబడిన పాత బిల్డింగ్ మెటీరియల్ (చెక్క తలుపులు, కిటికీలు మొదలగునవి) మరియు నిరుపయోగంగా ఉన్న ఇనుప, ఎమ్.ఎస్. పైప్ సామాగ్రిని అధికారుల ఆదేశముల ననుసరించి వేలము నిర్వహించగా ది.15-7-2016న జరిగిన కొటేషన్-కమ్-బహిరంగ వేలము నందు 17 మంది పాటదారులు పాల్గొనగా అందు శ్రీ ఎమ్.డి. కరీముల్లా గారు అందరికంటే హెచ్చు మొత్తము అనగా రూ.2.51 లక్షలు ఆఫర్ చేసినారు.

సదరు పాత సామానుకు నగరపాలక సంస్థ వారి అంచనా విలువ రూ.2.51 లక్షలు.

కావున అందరి కంటే హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన శ్రీ ఎమ్.డి. కరీముల్లా గారి వేలమును అంగీకరించి వెంటనే సదరు గోడౌన్ ఖాళీ చేయించి అందు పుష్కర నగర్ ఏర్పాటు చేయుటకు గాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE-3 / 132916 / 2016)

4/241- విజయవాడ నగరములో ప్రతి రోజూ రమారమి 500 నుండి 530 మెట్రిక్ టన్నులు చెత్త ఉత్పన్నమగుచున్నది. ఈ చెత్తను నగరపాలక సంస్థ సొంత వాహనములైన డంపర్ ప్లేసర్లు, చిన్న టిప్పర్లు, పెద్ద టిప్పర్లు, ట్రాక్టర్లు, ఆటోలు మరియు హూక్ లోడర్ వాహనముల ద్వారా

ప్రతి రోజూ డంపింగ్ యార్డుకు తరలించుట జరుగుచున్నది. వీటిలో అధిక మొత్తముగా చెత్తను డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా తరలించుట జరుగుచున్నది.

వెహికల్ డిపో నందు 30 నెంబర్లు డంపర్ ప్లేసర్లు కలవు. అందులో ప్రస్తుతము వెహికల్ డిపో నందు 14 నెంబర్లు డంపర్ ప్లేసర్లు మాత్రమే వినియోగములో ఉన్నవి. AP 16 TB 5051 డంపర్ ప్లేసర్ వాహనము యాక్సిడెంట్‌కు గురైనది. యాక్సిడెంట్‌కు గురి అయిన వాహనమును సంబంధిత M/s. National Insurance Co.Ltd., Vja వారికి తెలియపరచగా వారు సంబంధిత ఆథరైజ్డ్ కంపెనీ వారితో రిపేర్లు చేయుటకు అంచనాలు సమర్పించవలసినదిగా తెలియపరిచినారు. కావున ఈ క్రింద పొందుపరచబడిన విధముగా ఆథరైజ్డ్ వారు అంచనాలు సమర్పించినారు.

| *Sl. No.* | *Vehicle No.* | *Authorized Dealer* | *Invoice bill Amount (Expenditure) Rs.* |
|---|---|---|---|
| 1 | AP 16 TB 5051 | M/s.Jasper Industries Pvt.Ltd., | 2,15,600/- |

కావున, పై పట్టిక యందు సూచించబడిన డంపర్ ప్లేసర్ యొక్క మరమ్మత్తులకు అగు ఖర్చు అంచనాలతో సంబంధిత ఆథరైజ్డ్ కంపెనీ వారితో రిపేర్లు చేయుటకు మరియు మరమ్మత్తుల ఖర్చులు చెల్లించుటకు గాను VMC వారి జనరల్ ఫండ్ నుండి నిధులను ఖర్చు చేయుటకుగాను స్థాయీ సంఘం వారికి సమర్పించబడిన ప్రియాంబులు ఆమోదం కోరుతూ ముందుంచడమైనది.

(Rc.V1-135766 / 16)

5/242- రాణిగారితోటలోని నగరపాలక సంస్థ సిమెంటు గోడౌన్ యందు నిల్వవున్న నిరుపయోగమైన పాత ఎలక్ట్రికల్ సామగ్రిని బహిరంగ వేలము-కమ్-సీల్డ్ టెండర్ ద్వారా నిర్వహించుటకు నోటీసు నెం.ఆర్.సి.ఇ3-118563/2016, తేది: 20-07-2016న నగరపాలక సంస్థ ద్వారా పిలువడమైనది మరియు ది.27-07-2016 సాయంత్రము గం.4.30ని.లకు నిర్వహించుటకు పేపరు నోటిఫికేషన్ జారీ చేయటమైనది.

అందుపై 80 మంది షెడ్యూల్సు కొనుగోలు చేయుట జరిగినది. డిపార్ట్‌మెంట్ వారు నిర్ణయించిన అప్‌సెట్ విలువ రూ.7,61,940/-లు.

మొదటగా సీల్డ్ కవర్స్ తీసుకున్న పిదప, బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది. బహిరంగ వేలము-కమ్-సీల్డ్ కవర్ ద్వారా డిపార్ట్‌మెంటు వారు నిర్ణయించిన అప్‌సెట్ విలువ కంటే హెచ్చు పాటదారుల జాబితా ఈ క్రింది పట్టిక యందు చూపబడినది.

| Sl. No. | Name of the person participated | In Open Auction Amount Offered in Rs. | In Sealed Tender Amount offered in Rs. |
|---|---|---|---|
| 1. | Sk.Hameed | -- | 9,81,999/- |
| 2. | Sk. Niyaz Basha | 8,01,000/- | 9,11,789/- |
| 3. | K. Venkateswara Rao | 8,55,000/- | 4,39,000/- |
| 4. | Sk. Mahaboob Jilani | 8,54,000/- | --- |
| 5. | A. Srinivasa Reddy | 8,52,000/- | 30,000/- |
| 6. | Sk. Rafi | 8,51,000/- | --- |
| 7. | Ayub Khan | 8,50,000/- | 5,78,000/- |
| 8. | Sk. Anwar | 8,10,000/- | 2,88,800/- |
| 9. | P. Annaji Rao | 8,02,000/- | 4,25,000/- |
| 10. | Jk. Old Iron Merchant | 7,91,000/- | 2,35,000/- |

కావున, పైన చూపిన విలువల ఆధారంగా శ్రీ షేక్ హమీద్, గుంటూరు వారు సీల్డ్ కవర్ యందు హెచ్చు మొత్తము రూ.9,81,999/-లు వేయుట జరిగినది.

అందరికంటే హెచ్చు మొత్తము పాటదారుడైన శ్రీ షేక్ హమీద్, గుంటూరు వారి రూ.9,81,999/-లకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ3-118563 / 2016)

6/243 - డైరెక్టరు ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, వారు ది.15-05-2015 లో అప్రెంటీస్ చట్టము 1961 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థలో ఒక సంవత్సర కాలము 1) కుమారి సి.హెచ్ శిరీష, 2) శ్రీ పి.చంద్రశేఖర్, 3) శ్రీ వి.వి.సాయి బసవ కుమార్ మరియు 4) శ్రీ పి.ఉమా చంద్రశేఖర్‌లను నెలకు ఒక్కొక్కరికి రూ.9,460/-లు చొప్పున స్టైఫండు చెల్లింపుపై డిప్లమా అప్రెంటీసెస్‌గా నియామకము చేసియున్నారు. సదరు స్టైఫండు ది.02-04-2015 వ తేదీ గల పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ఉత్తర్వులు నెంబరు: 66 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించవలసియున్నందున ది.8-10-2015 వ తేదీ గల 11/221 నెంబరు గల తీర్మానము నందు వారు ఆమోదించియున్నారు.

అందుపై డైరెక్టరు ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, వారు ది.13-04-2016 వ తేదీ గల ప్రొసీడింగ్సు నెంబరు:1060/2014/M3/Z-III ద్వారా సదరు డిప్లమా అప్రెంటీస్ నలుగురి సేవాకాలము మరియొక సంవత్సర కాలముపాటు అనగా ది.16-05-2016 నుండి ది.15-05-2017 వరకు ఒక్కొక్కరికి నెలసరి స్టైఫండు రూ.9,460/-లు చెల్లింపుపై పొడిగించియున్నందున సదరు స్టైఫండు ది.02-04-2015 వ తేదీ గల పురపాలక మరియు పట్టణాభివృద్ధిశాఖ ప్రభుత్వ ఉత్తర్వులు: 66 ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఒక సంవత్సరమునకు అగు ఖర్చు మొత్తము రూ.4,54,080/-లు చెల్లించుటకు స్టాండింగ్ కమీటీ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (ఆర్.సి.జి2-124473/2015)

7/244- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తులు అనగా ఆఫీసులు, స్విమ్మింగ్ పూల్స్, స్టేడియంలు మరియు కమీషనరు గారి బంగ్లా వగైరా పరిరక్షించుటకు 24 మంది సెక్యూరిటీ సిబ్బందిని ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు ఒక సంవత్సరముపాటు సరఫరా చేయుటకు ది.29-3-2016 సాక్షి దిన పత్రికలో పేపరు ప్రకటన ఇవ్వడమైనది.

సదరు టెండరు నందు నలుగురు కాంట్రాక్టర్లు పాల్గొనినారు. అయితే కనీస వేతనము కోట్ చేయనందున, సదరు టెండర్లను రద్దు చేసి తిరిగి ది.17-6-2016 న రెండవసారి టెండర్లు ఆహ్వానించగా, అందులో ఆరుగురు టెండరుదారులు పాల్గొనడమైనది. కంపారిటివ్ స్టేట్‌మెంటు తయారు చేయగా ఈ క్రింది విధముగా ధరను నమోదు చేసినారు.

| క్రమ సంఖ్య | టెండరుదారుని పేరు | 1 నెలకు ఒక వర్కరుకు కోట్ చేసిన వేతనము రూ. | 24 మంది వర్కర్లకు 9 నెలలకు కోడ్ చేసిన వేతనము రూ. |
|---|---|---|---|
| 1 | నేస్తం ఇండస్ట్రియల్ సెక్యూరిటీ సర్వీసెస్ | 11,000.00 + (2%) | 24,23,520/- |
| 2 | గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ | 11,000.00 + (0.01%) | 23,76,216/- |
| 3 | శ్రీ లక్ష్మి గణపతి గ్రూప్ ఏజెన్సీ | 11,000.00 + (0.05%) | 23,77,080/- |
| 4 | మెస్సర్స్. సాయి మార్కెటింగ్ | 9,999.09 (1.10%) Less | 21,59,803/- |
| 5 | బంగారు తల్లి మథర్ థెరిస్సా సొసైటీ | 11,000.00 + (1%) | 23,99,760/- |
| 6 | డి.హైమావతి | 11,000.00 + (1%) | 23,97,600/- |

సదరు కంపారిటివ్ స్టేట్‌మెంట్ ప్రకారము మెస్సర్స్ గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ రిప్రజెంటెడ్ శ్రీమతి ఆర్.పి. కుమారి గారు అతి తక్కువ ధర రూ.11,001/-లు నమోదు చేసినారు. ఇది అంచనా విలువకన్నా 0.01% శాతం ఎక్కువ.

ది.12-07-2016న జరిగిన కొనుగోళ్ళ కమిటీ నందు కూడా తక్కువ టెండరు అయిన మెస్సర్స్ గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ రిప్రజెంటెడ్ శ్రీమతి ఆర్.పి. కుమారి వారిని ఆమోదించవలసినదిగా కోరియున్నారు.

కావున, మెస్సర్స్ గూర్ఖా సెక్యూరిటీ సర్వీసెస్ రిప్రజెంటెడ్ శ్రీమతి ఆర్ .పి. కుమారి గారి టెండర్‌ను ఆమోదించుటకుగాను ది.1-7-2016 నుండి ది.31-03-2017 వరకు 9 నెలలకు అగు వ్యయము రూ.27,65,000/-లు (24 Nos. x 9 Months x 11,001 = Rs.23,76,216 + ESI + EPF Employer share Rs.3,88,750/-) మంజూరు చేయవలసినదిగా మరియు టెండర్లు ఖరారు చేయుటలో ఆలస్యం జరిగినందున, ది.01-04-2016 నుండి ది.30-06-2016 వరకు 3 నెలలపాటు పాత కాంట్రాక్టర్ గారైన శ్రీ సాయి మార్కెటింగ్ Rep. by E సూర్య కుమారి గారి ద్వారానే సదరు 24 మంది సెక్యూరిటీ సిబ్బంది కొనసాగించటం జరిగినది. అందులకు అయిన వ్యయం రూ.6,78,612/-లు కూడా మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(2016-2017వ సంవత్సరము బడ్జెట్‌లో సెక్యూరిటీ సిబ్బంది వేతనముల క్రింద రూ.35 లక్షలతో అంచనాలు కూడా చూపబడినవి)
(ఆర్.సి.ఎఫ్.15-123694 / 2016)

8/245- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు మెస్సర్స్ శ్రీ షిర్డీ సాయిబాబా డ్వాక్రా గ్రూప్ ద్వారా నలుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియమింపబడి వారి సేవలను ఆసుపత్రి నందు ఉపయోగించుకోవటం జరుగుచున్నది. వారి యొక్క ఒక సంవత్సర కాల పరిమితి అనగా ది.1-4-2015 నుండి ది.31-3-2016తో ముగిసినందున వారి యొక్క సేవలు అత్యవసరమైనందున సదరు కాంట్రాక్టు కాలపరిమితిని మరియొక్క సంవత్సరం పాటు అనగా ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు పొడిగించవలసినదిగా స్థాయీ సంఘం వారి ముందుంచగా తీర్మానం నెం.37/37, ది.18-4-2016 నందు స్థాయీ సంఘం వారు సదరు గ్రూపు వారి మీద కంప్లయింట్ మీద ఎంక్వయిరీ చేసి తదుపరి సమావేశం ముందుంచవలసినదిగా తీర్మానించారు.

అందుపై సీనియర్ మెడికల్ ఆఫీసర్ వారు నిర్వహించిన విచారణ యందు మెస్సర్స్ శ్రీ షిర్డీ సాయిబాబా డ్వాక్రా గ్రూప్ వారు వర్కర్లకు వేతనములు సక్రమముగా చెల్లించుటలేదని తెలిసినది. కావున సదరు గ్రూపు సేవలు ది.21-6-2016తో నిలుపుదల చేయబడినవి. సదరు విషయమును స్థాయీ సంఘం వారి ముందుంచుచూ ది.1-4-2016 నుండి ది.21-6-2016 వరకు పని చేసిన దినములకు వేతనములు రూ.1,03,913/- లను సీనియర్ మెడికల్ ఆఫీసర్ ద్వారా చెల్లించుటకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (2016-17 సంవత్సరం బడ్జెట్‌లో కాంట్రాక్టు మెడికల్ సిబ్బంది వేతనముల క్రింద (Code No.210-10-11 నందు) రూ.2,00,00,000/- ప్రొవిజన్ కలదు).
(Rc.F1-118540/2016)

9/246- శ్రీమతి కె.లక్ష్మి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భర్త శ్రీ కె.పెదబ్బాయి గారు ది.29-12-2015 నుండి ది.01-01-2016 వరకు "Wound Debridement and 1 degree delayed closure done under LA" ట్రీట్‌మెంటు నిమిత్తము విజయ ఆర్థోపెడిక్ అండ్ ఆక్సిడెంట్ కేర్ హాస్పటల్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.34,082/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.425/MR/G6II/16, Dt:02-06-2016 నందు శ్రీమతి కె.లక్ష్మి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.20,000/-లను (ఇర్వై వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి కె.లక్ష్మి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-118415/2016)

10/247- శ్రీ సి.హెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తాను ది.09-09-2015 నుండి ది.08-03-2016న "CAD – Acute Inferior Wall Myocardial Infarction" ట్రీట్‌మెంటు నిమిత్తము హార్టు కేర్ సెంటర్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,789/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.428/MR/G6II/16, Dt:02-06-2016 నందు శ్రీ సి.హెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,789/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,789/-లను (ఆరు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సి.హెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-119402/2016)

11/248- శ్రీయన్.వి. నారాయణ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.02-12-2015 నుండి ది.03-02-2016 వరకు డా. రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, విజయవాడ నందు "CCE, MICDMR, MOD, Concentric Lv" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,087/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతోపాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ నెం.424/MR/G6II/16, Dt:02-06-2016 నందు శ్రీ యన్.వి. నారాయణ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.7,887/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.11.5.2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.09.4.2007 మరియు జి.వో.యం.యస్. నెం.397, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.14.11.2008ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.7,887/-లను (ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ యన్.వి. నారాయణ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-119291/2016) (E.No.61644/2016)

12/249- డా. కొండా అశోక్ సూర్యా రావు, పెన్షనరు, PPO No.2546 ది.2-11-2015న గల అర్జీ నందు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "CATARACT PHACO WITH IOL SURGERY" నిమిత్తం శ్రీదేవి ఐ హాస్పిటల్, విజయవాడ నందు ది.02-01-2015 నుండి ది.03-10-2015 వరకు మొత్తము రూ.40,000/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్స్ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.75/MR/G6-II/15, dt.31-03-2016 నందు డా. కొండా అశోక్ సూర్యారావు, పెన్షనరు, PPO No.2546 గారికి చెల్లించవలసిన మొత్తము రూ.14,000/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తము రూ.14,000/-లను మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చు డా. కొండా అశోక్ సూర్యా రావు, పెన్షనరు, PPO No.2546 గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-151107 / 2015)

13/250- శ్రీమతి డి.లక్ష్మి, పెన్షనరు, PPO No.2935 ది.7-10-2015న గల అర్జీ నందు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "CVA WITH RIGHT HERNIPARESIS WITH D.V.T. LEFT UPPER LIMB" నిమిత్తం హెల్ప్ హాస్పిటల్, విజయవాడ నందు

ది.23-06-2015 నుండి ది.02-07-2015 వరకు మొత్తము రూ.44,010/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్స్ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.144/MR/G6-II/15, dt.22-03-2016 నందు శ్రీమతి డి.లక్ష్మి, పెన్షనరుకు చెల్లించవలసిన మొత్తము రూ.28,060/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియచేసిన మొత్తము రూ.28,060/-లను మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చు శ్రీమతి డి.లక్ష్మి, పెన్షనరు గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-147598 / 2015)

14/251- శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు వారు తన అర్జీ నందు "CKD SEVER AZOTOMIZ WITH HTN WITH Rt. RADIAL AVE DONE" చికిత్స నిమిత్తం అరుణ్ కిడ్నీ సెంటరు, విజయవాడ నందు ది.30-10-2015 నుండి ది.9-12-2015 వరకు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తం రూ.29,508/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.164/MR/G6II/16, Dt.2-6-2016 నందు శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరుకు రూ.28,408/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ G.O.Ms.No.74, HM & FW (K1) Dept., Dt.15-3-2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తం రూ.28,408/-లను (ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-159988/2015)

15/252- ది.30-06-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ ఎ.సాంబి రెడ్డి, క్లీనరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. SA No.MC/RSP-004370/P-2/2016-17, Dt.14-07-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం పదవీ విరమణ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (A) i) ప్రస్తుతము-2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,560/-లు చొప్పున పింఛనుదారుకు 2015 PRC నిబంధనల మేరకు ది.01-07-2014 నుండి చెల్లించబడును.("C" (i) లో తెలిపిన విధముగా),

ii) ప్రస్తుతము 2015 P.R.C. ప్రకారము సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.6,09,840/-లు ఒకే మొత్తముగాను ("C" (ii) లో తెలిపిన విధముగా),

(B) (i) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/SP-004370/972/P-2/2014-15, Dt.12-09-2014 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.101, Dt.24-10-2014 ప్రకారము మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారుకు ది.01-07-2014 నుండి మంజూరు చేయబడినది.

(ii) గతములో మంజూరు చేయబడిన పదవీ విరమణ పారితోషికము రూ.4,70,844/-లు మంజూరు చేయబడినది.

(C) (i) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజ్డు పదవీ విరమణ పింఛను రూ.17,560/-

గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను రూ. 8,300/-

ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము = రూ. 9,260/-

(ii) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజ్డు పదవీ విరమణ పారితోషికము రూ.6,09,840/-లు

గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము రూ.4,70,844/-

ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము = రూ.1,38,996/-లు

2) 2015 పి.ఆర్.సి.ప్రకారము సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.17,560/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు, ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.10,536/-లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు 2015 PRC ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ ఎ. సాంబిరెడ్డి, రిటైర్డు క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-129949/2016.(E.No.93548/2016)(1)

16/253- ది.30-06-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ ఎ.సాంబి రెడ్డి, క్లీనరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం. SA No.MC/RSP-004370/P-2/2016-17, Dt.14-07-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషన్ వాల్యూ రూ.6,90,656/-లు ఒక మొత్తముగాను ("C"లో తెలిపిన విధముగా),

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.1699/P-2/2015-16, తేది: 05-10-2015 నందు మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.49/421, తేది: 25-02-2016ల ప్రకారము కమ్యూటేషన్ వాల్యూ రూ.3,26,449/-లు మంజూరు చేయబడినది.

c) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.6,90,656/-లు

గతములో ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.3,26,449/-లు

ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ.3,64,207/-లు

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పించనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.17,560/-ల నుండి రూ.7,024/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.10,536/-లు చెల్లించబడును.

కావున సదరు 2015 PRC ప్రకారము సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ ఎ. సాంబిరెడ్డి, రిటైర్డు క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-129949/2016.E.No.93548/2016) (2)

17/254- ది.30-06-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ బి.లక్ష్మణ రావు, వాచ్‌మెన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. SA No.MC/RSP-004366/P-2/2016-17, Dt.14-07-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం పదవీ విరమణ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) (A) i) ప్రస్తుతము-2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,560/-లు చొప్పున పింఛనుదారుకు 2015 PRC నిబంధనల మేరకు ది.01-07-2014 నుండి చెల్లించబడును.("C" (i) లో తెలిపిన విధముగా),

ii) ప్రస్తుతము 2015 P.R.C. ప్రకారము సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.6,09,840/-లు ఒకే మొత్తముగాను ("C" (ii) లో తెలిపిన విధముగా),

(B) (i) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/SP-004366/963/P-2/2014-15, Dt.10-09-2014 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.55, Dt.19-09-2014 ల ప్రకారము మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారుకు ది.01-07-2014 నుండి మంజూరు చేయబడినది.

(ii) గతములో మంజూరు చేయబడిన పదవీ విరమణ పారితోషికము రూ.4,70,844/-లు మంజూరు చేయబడినది.

(C) (i) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజ్డు పదవీ విరమణ పింఛను

| | | |
|---|---|---|
| | | రూ.17,560/- |
| గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను | | రూ. 8,300/- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | = | రూ. 9,260/- |

(ii) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజ్డు పదవీ విరమణ పారితోషికము

| | | |
|---|---|---|
| | | రూ.6,09,840/-లు |
| గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | | రూ.4,70,844/- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | = | రూ.1,38,996/-లు |

2) 2015 పి.ఆర్.సి.ప్రకారము సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.17,560/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు, ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.10,536/-లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు 2015 PRC ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి. లక్ష్మణరావు, రిటైర్డు వాచ్‌మెన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-129950/2016.(E.No.93548/2016)(1)

18/255- ది.30-06-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ బి. లక్ష్మణ రావు, వాచ్‌మెన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. SA No.COM-004366/P-2/2016-17, Dt.14-07-2016 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) A) ప్రస్తుతము 2015 పి.ఆర్.సి. ప్రకారం సవరించిన కమ్యూటేషన్ వాల్యూ రూ.6,90,656/-లు ఒక మొత్తముగాను ("C"లో తెలిపిన విధముగా),

B) గతములో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.710/P-2/2015-16, తేది: 05-06-2015 నందు మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.23/170, తేది: 18-08-2015ల ప్రకారము కమ్యూటేషన్ వాల్యూ రూ.3,26,449/-లు మంజూరు చేయబడినది.

C) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.6,90,656/-లు
గతములో ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.3,26,449/-లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ.3,64,207/-లు

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.17,560/-ల నుండి రూ.7,024/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.10,536/-లు చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారము సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ బి. లక్ష్మణ రావు, రిటైర్డు వాచ్‌మెన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-129950/2016.E.No.93516/2016) (2)

19/256- ది.30-06-2013న రిటైర్ అయిన శ్రీ సి.హెచ్. ఎల్లారావు, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.2828 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/004216/SP/P2/2015-16, Dt.28-02-2016 నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటేషన్ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.3,35,299/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటేషన్ వాల్యూ రికవరీ రూ.3,410/-లకు గాను మరియు నెలసరి పెన్షన్ రూ.5,115/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ సి.హెచ్. ఎల్లారావు, రిటైర్డు పి.హెచ్. వర్కరు కోడ్ నెం.2828 నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-125823 / 2013).

20/257- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.18-07-2016 నుండి ది.23-07-2016 వరకు మరియు ది.25-07-2016 నుండి ది.30-07-2016తో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## ది.10-08-2016 బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

21/258- అత్యవసరమైన ఎజెండా అంశముగా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ వారి అనుమతితో ప్రవేశపెట్టుటకు (ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం. 804, తేది 20-8-1966 రూల్ నెం.49)

జి.ఓ.యం.యస్.నెం.77, dt.29-3-2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు కృష్ణా పుష్కరములు-2016 నిర్వహణలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థకు 56 సివిల్ పనులకుగాను రు.105 కోట్ల రూపాయలు పరిపాలనా అనుమతులు మంజూరు చేసియున్నారు. అందులో తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రమునకు ఆధునీకరణ, పునర్నిర్మాణము కొరకు రూ.8 కోట్ల రూపాయలు మంజూరు చేసియున్నారు. ఆ పనులలో భాగముగా విద్యుత్ దీపాలంకరణ, సౌండ్ సిస్టమ్, ఫైర్ అలారమ్, పై కప్పు, శీతలీకరణ పనులను మెస్సర్స్ అట్లూరి అండ్ కో వారు పనులు చేపట్టి పార్టు బిల్లులు చెల్లింపు కొరకు సమర్పించియున్నారు.

జి.ఓ.యం.యస్.నెం.192, dt.25-7-2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు కృష్ణా పుష్కరములు-2016 నిర్వహణలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థకు 40 పనులకు గాను రూ.39 కోట్ల రూపాయలు పరిపాలనా అనుమతులు మంజూరు చేసియున్నారు. ఆ పనులలో భాగముగా ప్రజారోగ్య సిబ్బందికి సేఫ్టీ జాకెట్లు, మాస్కులు, గ్లోవ్స్, విజిల్స్‌ను మెస్సర్స్ జెరుమ్ ఫైర్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ వారు కిట్లు సరఫరా చేసి బిల్లులు చెల్లింపు కొరకు సమర్పించియున్నారు.

కానీ, ప్రభుత్వము వారు మంజూరు చేసిన నిధులు ఇంకనూ విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమకాబడనందున అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వము వారి నుండి నిధులు జమకాబడిన తరువాత సర్దుబాటు చేసుకొను విధముగా, విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ.1,51,35,426/-లు మెస్సర్స్ అట్లూరి అండ్ కో వారికి మరియు రూ.18,46,536/-లు మెస్సర్స్ జెరుమ్ ఫైర్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ వారికి చెల్లించుచూ అధికారులు తీసుకొనిన చర్యను ఆమోదించవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ప్రియాంబుల్ ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.B2-112714/2015)

22/259- అత్యవసరమైన ఎజెండా అంశముగా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ వారి అనుమతితో ప్రవేశపెట్టుటకు (ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం. 804, తేది 20-8-1966 రూల్ నెం.49)

కృష్ణా పుష్కరములు-2016 నిర్వహణలో అత్యవసరములైన మరియు ఊహించని ఖర్చులకు సంబంధించి వివిధ శాఖాధిపతులు మరియు సిబ్బందికి అత్యవసర అడ్వాన్సులు పెద్ద మొత్తములో ఇవ్వవలసి వచ్చుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వివిధ శాఖాధిపతులు మరియు సిబ్బందికి కృష్ణా పుష్కరములు-2016 నిర్వహణకు గాను అత్యవసర మరియు ఊహించని ఖర్చులకు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ / పుష్కర నిధుల నుండి అడ్వాన్సులు మంజూరు చేయుటకు ఖర్చును త్వరితగతిన సర్దుబాటు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ప్రియాంబుల్ ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.B2-112714/2015)

23/260- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరాక్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9,000/-

చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10,000/-లు చెల్లించు పద్ధతిపై 2 జూనియర్ స్పెషలిస్టులను మరియు రూ.20,000/-లు చెల్లించు పద్ధతిపై స్పెషలిస్టు లైవ్‌లీహుడ్‌లను కృష్ణా జిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము 21 కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.5/131, తేది: 30.07.2015 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము ది.19.05.2015 నుండి ది.18.04.2016 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.18.04.2016 తో ముగిసియున్నది. సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్లకు జీతము ది.31.03.2016 వరకు చెల్లించుట జరిగినది.

సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమై ఉన్నందున వారి సేవలను ఒక రోజు అనగా ది.19.04.2016న నిలుపుదల చేసి ది.20.04.2016 నుండి ది.19.03.2017 వరకు అనగా 11 నెలల కాలముపాటు కాంట్రాక్టు కాలమును ఈ క్రింది చూపిన విధముగా పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| *వరుస నెం.* | *కమ్యూనిటీ ఆర్గనైజరు పేరు* | *కాంట్రాక్టు ముగియు తేది* | *ప్రతిపాదన పొడిగించు కాలము* | *గౌరవ వేతనము రూ.* |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | బి.సుబ్రమణ్యం | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 2 | ఎ .వి.యన్. సుగుణ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 3 | జి.యస్.సుజాత | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 4 | ఆర్.డి.వి. కిశోర్ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 5 | కె.విద్యాసాగర్ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 6 | సి.హెచ్.నాగమణి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 7 | యన్.యన్.వి.కనకదుర్గ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 8 | యం.కొండబాబు | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 9 | బి.స్వాతి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 10 | కె.రాధాకుమారి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 11 | కె.శ్రీనివాసరావు | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 12 | కె.స్వరూపరాణి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 13 | జె.సునీత | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 14 | పి.నాగలక్ష్మి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 15 | కె.విజయభవానీ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 16 | పి.కిరణ్మయి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 17 | డి.జ్యోతి | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 18 | కంబాల బాబు | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 19 | జి.ప్రసాద్ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 20 | బి.నాగరమ్య | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 21 | ఆర్.లోకేశ్వరరావు | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 9,000/- |
| 22 | డి.పావని, జూ.స్పెషలిస్టు | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 10,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 23 | యల్.రవికుమార్, స్పెషలిస్టు, లైవ్‌లీహుడ్ | 19.04.2016 | 20.04.2016 to 19.03.2017 | 20,000/- |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించిన 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

21 x Rs.9,000/- x 11 = Rs. 20,79,000/-

1 x Rs.10,000/- x 11 = Rs. 1,10,000/-

1 x Rs. 20,000/- x 11 = Rs. 2,20,000/-

Rs.24,09,000/-

పై తెలిపిన 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు లైవ్‌లీహుడ్ సేవలను పై సూచించిన కాలములలో ఉపయోగించుకొనుటకుగాను మరియు వారికి 11 నెలల కాలమునకు గౌరవ వేతనము మొత్తము రూ.24,09,000/-లు పైన తెలియచేసిన విధముగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి రాజీవ్ సేవా సమాఖ్య ద్వారా చెల్లించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.U2-137147/2009)

24/261- ది.12-8-2016 నుండి 23-8-2016 వరకు (12 రోజులు) కృష్ణా పుష్కరములు-2016 ఘనంగా నిర్వహించుటకు విజయవాడ నగరపాలక సంస్థచే చర్యలు గైకొనబడుచున్నవి.

సదరు పుష్కరములకు సంబంధించి యాక్షన్ ప్లాన్లు, వివిధ సమాచారము చేయుటకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఒక కన్సల్‌టెన్సీ వారిని మరియు డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు నుండి పలువురు సిబ్బందిని, అధికారులను డిప్యుటేషన్ పై పంపటం జరిగినది.

మరియు ఇతర మునిసిపాలిటీల, కార్పోరేషన్‌ల నుండి పుష్కర పనులు పర్యవేక్షించుటకు షుమారుగా 1100 మంది అధికారులు, సిబ్బందిని కూడా డిప్యుటేషన్‌పై విజయవాడ నగరపాలక సంస్థకు పంపడమైనది. వారికి దిండ్లు, దుప్పట్లు, పరుపులు వగైరా ఏర్పాటు చేయవలసియున్నది. అందులకుగాను క్రింది విధముగా అత్యవసరముగా అడ్వాన్సులు డ్రా చేయవలసి యున్నది.

| *అధికారి గారి పేరు* | *హోదా* | *అడ్వాన్సు మొత్తము* | *పని వివరము* |
|---|---|---|---|
| డా. సిహెచ్. బాబు శ్రీనివాసన్ | AMOH-II | 8 లక్షలు | అధికారులకు, ప్రోటోకాల్‌కు భోజన ఖర్చు |
| శ్రీ కె. రమేష్ కుమార్ | DSO | 5 లక్షలు | భోజనాలు నిర్వహణ నిమిత్తము |
| డా. ఎమ్. గోపీ నాయక్ | CMOH | 22 లక్షలు | ఇతర అత్యవసర ఖర్చులు నిమిత్తము |
| శ్రీమతి జి.మేరీ ప్రశాంతి | Sr.Asst., | 2 లక్షలు | వివిధ అత్యవసర ఖర్చులు నిమిత్తము |
| డా. ఎస్. రాజు | AMOH-I | 5 లక్షలు | పరుపుల నిమిత్తము |
| శ్రీ రామ లింగాచారి | Compounder | 2 లక్షలు | బుర్రకథల నిమిత్తము |

కావున, పైన పేర్కొనిన విధముగా మొత్తము రూ.44 లక్షలు అత్యవసరముగా అడ్వాన్సులు కృష్ణా పుష్కరములు-2016కు సంబంధించి మంజూరు చేయవలసినదిగాను మరియు సదరు మొత్తము కృష్ణా పుష్కరములకు విడుదల చేసిన గ్రాంటు నుండి మాత్రమే ఖర్చు చేయుటకుగాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-138206/2016)

25/262- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.01-08-2016 నుండి ది.06-08-2016తో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పు ర ప రి పా ల నా శా ఖ

నుండి:
శ్రీమతి ఎ. నాగకుమారి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 10-8-2016

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.10-8-2016 బుధవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ i/c.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.10-8-2016 బుధవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/238 | -- | గత స్థాయీ సంఘ తీర్మానము నెం.10/186 పై ఎందుకు చర్య తీసుకొనలేదో తదుపరి స్థాయీ సంఘ సమావేశము నందు తెలియజేయవలసినదిగా అసిస్టెంటు డైరక్టర్ ఆఫ్ హార్టికల్చర్ గారిని కోరడమైనది.<br>యిటువంటి కేసులలో గతములో చేసిన స్థాయీ సంఘం తీర్మానాలపై ఏమి చర్యలు తీసుకున్నారో తదుపరి సమావేశము నందు స్థాయీ సంఘం వారి ముందుంచవలసినదిగా ఆఫీసు వారిని కోరడమైనది.<br>స్థాయీ సంఘ సమావేశమునకు ముందస్తు సమాచారము లేకుండా గైరు హాజరగుచున్న అధికారులపై చర్యలు గైకొనవలసినదిగా కోరుచూ మిగిలిన తీర్మానములను ధృవీకరించడమైనది. |
| 2/239 | -- | అవసరము లేదని తీర్మానించడమైనది. |
| 3/240 | -- | ఆమోదించడమైనది. |
| 4/241 | -- | వాయిదా వేయడమైనది. |
| 5/242 | -- | ఆమోదించడమైనది. |
| 6/243 | -- | వాయిదా వేయడమైనది. |
| 7/244 | -- | పూర్తి సమాచారమును తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/245 | -- | ఆమోదించడమైనది. |
| 9/246 నుండి 19/256 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 20/257 | -- | రికార్డు చేయడమైనది. |

| | | |
|---|---|---|
| **<u>అదనపు అంశములపై తీర్మానములు</u>** | | |
| 21/258 | -- | ఆమోదించుచూ పూర్తి సమాచారమును తదుపరి స్థాయీ సంఘం నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 22/259 | -- | ఆమోదించుచూ ఊహించని ఖర్చుల జాబితాను తదుపరి స్థాయీ సంఘ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 23/260 | -- | శ్రీమతి వి.కిరణ్మయి పేరును తొలగించి మిగిలిన 22 మంది యొక్క కాంట్రాక్టు కాలమును పొడిగించుచూ తీర్మానించడమైనది. శ్రీమతి వి.కిరణ్మయి పని చేసిన కాలమునకు వేతనము చెల్లించవచ్చునని తీర్మానించడమైనది. |
| 24/261 | -- | ఆమోదించడమైనది. |
| 25/262 | -- | రికార్డు చేయడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎజెండాలోని 20/257వ అంశమునకు అనుబంధము:-** విజయవాడ నగరపాలక సంస్థ

ది 18-07-2016 నుండి 23-07-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 18-07-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 23-07-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 10,62,47,135 | 3,43,44,883 | 14,05,92,018 | 1,72,97,982 | 12,32,94,036 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 11,51,50,644 | | 11,51,50,644 | 0 | 11,51,50,644 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | 0 | 10,806 | 0 | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 3,63,47,733 | 0 | 3,63,47,733 | 0 | 3,63,47,733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 17,73,28,014 | 0 | 17,73,28,014 | 36,88,985 | 17,36,39,029 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 87,021 | 0 | 87,021 | 0 | 87,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 4,01,68,029 | 16,95,19,000 | 20,96,87,029 | 0 | 20,96,87,029 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 2,65,46,077 | 0 | 2,65,46,077 | 0 | 2,65,46,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | 0 | 8,50,945 | 0 | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 33,03,000 | 0 | 33,03,000 | 0 | 33,03,000 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,60,88,313 | | 2,60,88,313 | 0 | 2,60,88,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | 0 | 1,04,02,425 | 0 | 1,04,02,425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67,750 | 0 | 67,750 | 0 | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | 0 | 15,79,405 | 0 | 15,79,405 |
| j) రే | 2,00,35,885 | | 2,00,35,885 | 0 | 2,00,35,885 |
| k) ఎసిడిపి | 75,65,329 | 2,03,91,798 | 2,79,57,127 | 33,27,549 | 2,46,29,578 |
| l) రోడ్డు గ్రాంట్ | 7,44,95,700 | 0 | 7,44,95,700 | 0 | 7,44,95,700 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 56,83,482 | 0 | 56,83,482 | 54,094 | 56,29,388 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 6,17,40,000 | | 6,17,40,000 | 0 | 6,17,40,000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 3,49,16,369 | 0 | 3,49,16,369 | 2,35,440 | 3,46,80,929 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | 0 | 3,16,809 | 0 | 3,16,809 |

| ది 18-07-2016 నుండి 23-07-2016వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 18-07-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 23-07-2016 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| q) వృద్ధాప్య ఫించనులు | 29,68,598 | | 29,68,598 | | 29,68,598 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 86,700 | 0 | 86,700 | | 86,700 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | 0 | 12,27,000 | | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 33,12,09,003 | 0 | 33,12,09,003 | 10,37,81,007 | 22,74,27,996 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 5,86,27,949 | | 5,86,27,949 | 1,79,340 | 5,84,48,609 |
| v) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| w) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్ల అభివృద్ధి నిమిత్తం బి2 | 24,85,68,831 | 0 | 24,85,68,831 | 11,84,715 | 24,73,84,116 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 27,136 | 0 | 27,136 | 0 | 27,136 |
| y) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 18,54,878 | 0 | 18,54,878 | 0 | 18,54,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | 0 | 6,47,31,000 | 0 | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | 0 | 13,05,582 | 0 | 13,05,582 |
| ii) స్వచ్ఛాంధ్ర ఫండ్స్ | 79,28,000 | | 79,28,000 | 0 | 79,28,000 |
| 4) 14వ ఆర్థిక సంఘము | 22,60,91,501 | | 22,60,91,501 | | 22,60,91,501 |

| ది.18-07-2016 నుండి ది.23.-07-2016 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| <u>జమలు</u> | మొత్తం |
| పన్నులు | 3,04,30,814 |
| ఇతరపన్నులు | 39,14,069 |
| **మొత్తం రూ.** | **3,43,44,883** |
| | |
| <u>ఖర్చులు</u> | |
| జీత భత్యములు చెల్లింపులు | 90,17,904 |
| కాంట్రాక్ట్ వేతనములు | 1,89,630 |
| స్కూల్ కంటింజేంట్ బిల్లులు | 5,85,012 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 9,30,064 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 12,37,785 |
| విద్యాశాఖ సెక్షన్ 'సి' బిల్లులు | 1,550 |
| ఇ పి.ఎఫ్ చెల్లింపులు | 44,05,150 |
| ఇన్‌కంటాక్స్ చెల్లింపులు | 6,80,799 |
| వాహనముల అద్దె చెల్లింపులు | 25,000 |
| యు.సి.డి సెక్షన్ 'సి' బిల్లులు | 1,09,900 |
| టెలిఫోను బిల్లులు | 98,874 |
| రిటైర్డు ఉద్యోగుల ఎ.పి.ఇ.జి.ఐ.ఎస్ చెల్లింపులు | 16,314 |
| **మొత్తము** | **1,72,97,982** |

విజయవాడ నగరపాలక సంస్థ

ది 25-07-2016 నుండి 30-07-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 25-07-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 30-07-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 12,32,94,036 | 3,54,15,070 | 15,87,09,106 | 4,08,72,665 | 11,78,36,441 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 11,51,50,644 | 65,29,539 | 12,16,80,183 | 54,60,000 | 11,62,20,183 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | 0 | 10,806 | 0 | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 3,63,47,733 | 0 | 3,63,47,733 | 0 | 3,63,47,733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 17,36,39,029 | 0 | 17,36,39,029 | 0 | 17,36,39,029 |
| **3) ఇతర ఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 87,021 | 0 | 87,021 | 0 | 87,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 20,96,87,029 | 0 | 20,96,87,029 | 0 | 20,96,87,029 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 2,65,46,077 | 0 | 2,65,46,077 | 0 | 2,65,46,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | 0 | 8,50,945 | 0 | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 33,03,000 | 0 | 33,03,000 | 0 | 33,03,000 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,60,88,313 | | 2,60,88,313 | 0 | 2,60,88,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | 0 | 1,04,02,425 | 0 | 1,04,02,425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67,750 | 0 | 67,750 | 0 | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | 0 | 15,79,405 | 0 | 15,79,405 |
| j) రే | 2,00,35,885 | | 2,00,35,885 | 0 | 2,00,35,885 |
| k) ఎసిడిపి | 2,46,29,578 | 1,68,92,157 | 4,15,21,735 | 88,53,139 | 3,26,68,596 |
| l) రోడ్డు గ్రాంట్ | 7,44,95,700 | 0 | 7,44,95,700 | 0 | 7,44,95,700 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 56,29,388 | 0 | 56,29,388 | 0 | 56,29,388 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 6,17,40,000 | | 6,17,40,000 | 0 | 6,17,40,000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 3,46,80,929 | 0 | 3,46,80,929 | | 3,46,80,929 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | 0 | 3,16,809 | 0 | 3,16,809 |

| దీ 25-07-2016 నుండి 30-07-2016వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 25-07-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 30-07-2016 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| q) వృద్ధాప్య ఫించనులు | 29,68,598 | 1,20,09,000 | 1,49,77,598 | 1,20,37,557 | 29,40,041 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 86,700 | 0 | 86,700 | | 86,700 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | 0 | 12,27,000 | | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 22,74,27,996 | 0 | 22,74,27,996 | | 22,74,27,996 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 5,84,48,609 | | 5,84,48,609 | 26,74,367 | 5,57,74,242 |
| v) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| w) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్ల అభివృద్ధి నిమిత్తం బి2 | 24,73,84,116 | 0 | 24,73,84,116 | | 24,73,84,116 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 27,136 | 0 | 27,136 | 0 | 27,136 |
| y) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 18,54,878 | 0 | 18,54,878 | 0 | 18,54,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | 0 | 6,47,31,000 | 0 | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | 0 | 13,05,582 | 0 | 13,05,582 |
| ii) స్వఛ్చాంధ్ర ఫండ్స్ | 79,28,000 | | 79,28,000 | 0 | 79,28,000 |
| 4) 14వ ఆర్థిక సంఘము | 22,60,91,501 | | 22,60,91,501 | | 22,60,91,501 |

## ది. 25-07-2016 నుండి ది .30-07-2016 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక

| జమలు | మొత్తం |
|---|---|
| పన్నులు | 3,16,37,776 |
| ఇతరపన్నులు | 37,77,294 |
| మొత్తం రూ. | **3,54,15,070** |
| **ఖర్చులు** | |
| జీత భత్యములు చెల్లింపులు | 9,58,909 |
| కాంట్రాక్ట్ వేతనములు | 1,38,031 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 47,08,159 |
| లీగల్ చార్జీలు | 5,023 |
| వెహికల్ డిపో 'సి' బిల్లులు | 14,97,244 |
| హెల్త్ సెక్షన్ 'సి' బిల్లులు | 31,07,780 |
| ఇంజినీరింగు సెక్షన్ 'సి' బిల్లులు | 7,33,380 |
| పి.ఆర్.ఓ సెక్షన్ 'సి' బిల్లులు | 37,555 |
| సెక్రటరి సెల్ 'సి' బిల్లులు | 4,265 |
| టౌన్‌ప్లానింగు సెక్షన్ 'సి' బిల్లులు | 5,62,500 |
| వాయిస్ సెక్షన్ 'సి' బిల్లులు | 45,549 |
| టి.ఎ.బిల్లులు | 2,844 |
| అద్దె వాహనముల ఛార్జీల చెల్లింపు | 3,78,944 |
| ఉద్యోగుల మెడికల్ బిల్లుల రియంబర్స్‌మెంట్ | 8,163 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 25,48,000 |
| వాహనముల ఇన్సూరెన్స్ రెన్యూవల్ ఛార్జీలు | 1,13,294 |
| కాంట్రాక్టు లేబరు | 16,79,882 |
| పెట్రోలు కొనుగోలు | 3,42,837 |
| ఇన్‌కంటాక్స్ | 42,565 |
| టెలిఫోను బిల్లులు | 3,19,896 |
| హెచ్ టి.సి.సి.ఛార్జీలు | 1,33,40,664 |
| ఇ.ఎస్.ఐ | 20,89,684 |
| ఇ.పి.ఎఫ్ | 81,54,565 |
| పెన్షనర్ల ఎరండ్‌లీవు ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపు | 52,932 |
| **మొత్తము** | 4,08,72,665 |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**<u>ఎజెండాలోని 25/262వ అంశమునకు అనుబంధము:-</u>**

**<u>విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 01-08-2016 నుండి ది.06-08-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు</u>**

| వివరములు | ది.01-08-16 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.06-08-2016 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 11,78,36,441 | 8,46,47,913 | 20,24,84,354 | 15,73,81,428 | 4,51,02,926 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 11,62,20,183 | | 11,62,20,183 | | 11,62,20,183 |
| c) ఎస్కో అక్కౌంటు - యుబిఐ | 10,806 | 0 | 10,806 | 0 | 10,806 |
| d) ఎస్కో అక్కౌంటు - హడ్కో | 3,63,47,733 | 0 | 3,63,47,733 | 0 | 3,63,47,733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 17,36,39,029 | 0 | 17,36,39,029 | 0 | 17,36,39,029 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 87,021 | 0 | 87,021 | 0 | 87,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 20,96,87,029 | 0 | 20,96,87,029 | 0 | 20,96,87,029 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 2,65,46,077 | 0 | 2,65,46,077 | 0 | 2,65,46,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | 0 | 8,50,945 | 0 | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 33,03,000 | 0 | 33,03,000 | 9,08,993 | 23,94,007 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,60,88,313 | | 2,60,88,313 | 0 | 2,60,88,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | 0 | 1,04,02,425 | 0 | 1,04,02,425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67,750 | 0 | 67,750 | 0 | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | 0 | 15,79,405 | 0 | 15,79,405 |
| j) రే | 2,00,35,885 | | 2,00,35,885 | 0 | 2,00,35,885 |
| k) ఎసిడిపి/ఎస్.డి.ఎఫ్ | 3,26,68,596 | | 3,26,68,596 | 84,52,429 | 2,42,16,167 |
| l) రోడ్డు గ్రాంట్ | 7,44,95,700 | 0 | 7,44,95,700 | 0 | 7,44,95,700 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 56,29,388 | 0 | 56,29,388 | 0 | 56,29,388 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 6,17,40,000 | | 6,17,40,000 | 0 | 6,17,40,000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 3,46,80,929 | 0 | 3,46,80,929 | | 3,46,80,929 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | 0 | 3,16,809 | 0 | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 01-08-2016 నుండి 06-08-2016 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 01-08-2016 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 06-08-2016 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 29,40,041 | | 29,40,041 | 0 | 29,40,041 |
| r) సోలార్ పవర్ ప్యా క్ | 86,700 | 0 | 86,700 | 0 | 86,700 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | 0 | 12,27,000 | 0 | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 22,74,27,996 | 0 | 22,74,27,996 | 31,01,924 | 22,43,26,072 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 5,57,74,242 | | 5,57,74,242 | 0 | 5,57,74,242 |
| v) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| w) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్ల అభివృద్ధి నిమిత్తం బి2 | 86,26,795 | 0 | 86,26,795 | 2,02,759 | 84,24,036 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 27,136 | 0 | 27,136 | 0 | 27,136 |
| y) హడ్కో సి.యస్.ఆర్. ఫండ్ | 18,54,878 | 0 | 18,54,878 | 0 | 18,54,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | 0 | 6,47,31,000 | 0 | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | 0 | 13,05,582 | 0 | 13,05,582 |
| ii) స్వచ్ఛాంధ్ర ఫండ్స్ | 79,28,000 | | 79,28,000 | 0 | 79,28,000 |
| 4) 14వ ఆర్థిక సంఘము | 22,60,91,501 | | 22,60,91,501 | 0 | 22,60,91,501 |

| ది.01-08-2016 నుండి ది.06-08-2016 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం |
| పన్నులు | 4,67,56,477 |
| ఇతరపన్నులు | 1,03,96,436 |
| స్టాంపుడ్యూటి | 2,74,95,000 |
| మొత్తం రూ. | **8,46,47,913** |
| | |
| **ఖర్చులు** | |
| జీత భత్యములు చెల్లింపులు | 7,50,84,362 |
| కాంట్రాక్ట్ వేతనములు | 7,30,508 |
| ఇంజనీరింగ్ సెక్షన్ 'సీ' బిల్లులు | 23,15,162 |
| వెహికల్ డిపో 'సీ' బిల్లులు | 2,28,284 |
| విద్యాశాఖ 'సీ' బిల్లులు | 2,99,910 |
| అక్కౌంట్సు సెక్షన్ 'సీ' బిల్లులు | 10,634 |
| హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 10,50,000 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 58,52,607 |
| పోస్టల్ చార్జీలు | 9,000 |
| సర్వీసు టాక్స్ చెల్లింపులు | 20,00,000 |
| డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై. వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,29,95,097 |
| గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కార్పోరేటర్ల గౌరవ వేతనములు | 2,57,200 |
| ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ | 1,00,000 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 22,98,362 |
| కాంట్రాక్టు లేబరు | 55,67,856 |
| వాహనముల అద్దె చెల్లింపులు | 1,95,593 |
| యల్.టి.సి.సి ఛార్జీలు చెల్లింపులు | 1,10,36,736 |
| ఇన్‌కంటాక్స్ చెల్లింపులు | 29,246 |
| క్వాలిటీ కంట్రోలు ఛార్జీలు | 8,250 |
| వ్యాట్ చెల్లింపులు | 70,747 |
| లేబర్ సెస్ చెల్లింపులు | 14,149 |
| సీనరేజ్ ఛార్జీలు | 3,857 |
| ఎఫ్.ఎస్. డి | 37,537 |
| ఎ.పి.ఎస్.పి.డి సి.యల్ . వారికి చెల్లింపులు | 21,86,331 |
| పెన్షన్ చెల్లింపులు | 2,50,00,000 |
| మొత్తము | 15,73,81,428 |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.